RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 327 బుధవారం 03, డిసెంబర్ 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా




# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు.. సహకరించండి



- శెట్టిపల్లికి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి
- ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం

**తిరుపతి, పబ్లిక్ టుడే:** గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్ల కు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ తోడ్పాటును అందించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూ సేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏలో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.... మొంతా తుఫాను సందర్భంగా జిల్లాలో తీసుకున్న తుఫాను నివారణ చర్యలలో భాగంగా 36 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 627 కుటుంబాలకు156.75 క్వింటాళ్ల బియ్యాన్ని, మత్సకారులకు చెందిన 4098 కుటుంబాలకు 2049 క్వింటాళ్ల బియ్యాన్ని,2295 చేనేత కుటుంబాలకు1147.50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించామన్నారు. తుఫాన్ సందర్భంగా 70 రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. నవంబర్ ఆరో తేదీన కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు, రెవెన్యూ ,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు.ఋూ, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం

2 లో

## శ్రీవారి సేవ 'ట్రెయిన్ ద ట్రైనీస్'

# శిక్షణ కార్యక్రమం ప్రారంభం

- శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు
- టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



**తిరుమల పబ్లిక్ టుడే :** బీసీఎం ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.

2 లో

# అర్హులందరికీ రేషన్

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి పబ్లిక్ టుడే:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు ను ప్రభుత్వం పునః ప్రారంభించింది అని ఆయన తెలిపారు. 10వ డివిజన్ పరిధిలోని 35వ రేషన్ షాప్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పునః ప్రారంభించారు. కార్డుదారులకు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బియ్యం పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే కోసం ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందిస్తోందని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఆయన తెలిపారు. విధ్వంసం అయిన రాష్ట్రాన్ని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువనాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు పునర్ నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఏడాదిన్నర లోపే అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి

2 లో

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)
తెలిపారన్నారు. హతీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు.

సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సమీక్షా కమిటీ మీటింగ్ గౌరవ ఇంచార్జ్ మంత్రివర్యులు మరియు రెవెన్యూ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధికారుల సమక్షంలో అన్ని రకాల సమస్యలపై సమీక్షించడం జరిగిందన్నారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమీక్షలో ప్రతి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారులకు కూడా ప్రతి సమస్యను తగిన సమయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే నిజంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రిగారు సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులకు సూచిం చామన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ.. ఈరోజు జరిగిన సమావేశంలో దాదాపుగా 36 శాఖలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మునుపటి రివ్యూలో ఏమైనా పరిష్కారం కానీ సమస్యలు ఇంకా ఉంటే ఎలా చేస్తే బాగుంటుంది చర్చించుకొని ఒక కార్యచరణ రూపొందించుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పటినుంచో అంటున్నారని మున్సిపల్ కౌన్సిల్ లో కూడా అప్రూవల్ రావడం జరిగిందన్నారు. . అలాగే రెవెన్యూ సిబ్బంది కూడా సకాలంలో అక్కడికి వెళ్లి ఎలాగైతే మంతా తుఫానులో అందరిని ఆదుకున్నారో రాయల చెరువు సంఘటనలో కూడా భాగమై అక్కడున్న వారిని రక్షించడం అభినందించదగ్గ విషయం అన్నారు. వారు రీ లొకేషన్ కోరుకుంటున్నారని కలెక్టర్ గారు తమ దృష్టికి తెచ్చారని అది గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు హెల్తి వెల్ది ఎన్విరాన్మెంట్ ఉండాలని ఎకో సిస్టం ఉండాలని ఉద్దేశంతో గత సంవత్సరం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే తరహా రాష్ట్రవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు తిరుపతిలో చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నదులు చెరువులు సుందరీకరణ చేపట్టి వారు రెండు మూడు రోజులు పర్యటించడానికి వీలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఆలోచన దృక్పథంలో ఉన్నారని అన్నారు. తిరుపతిలో రెవెన్యూ పరిశ్రమల ద్వారా 40 శాతం వస్తే పర్యాటకం ద్వారా 60% వస్తోందని 40% రెవెన్యూని బలపరుస్తూ పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాల్సి ఉందని అన్నారు. రెవిన్యూ సమస్యలైన మఠం భూములు, దేవాలయ భూములు ఉన్నాయో వీటిపై రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు సమక్షంలో సమావేశాలు నిర్వహించి న్యాయపరమైన సలహాలను తీసుకుని ముందుకెళ్తామన్నారు. తిరుపతి జిల్లాలో అటవీ భూముల్లో బౌండరీస్ డిస్ప్యూట్స్ చాలా ఉన్నాయని అక్కడ పేదవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని పేదవాడి హక్కులు కూడా కాపాడే దిశలో తప్పకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. మరి ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్య లో మేజర్ గా ఉన్నటువంటి సమస్య గంజాయి కాబట్టి ఎస్పీ గారు అద్భుతంగా ఈ సమస్యపై ఉక్కు పాదం మోపారని, ఎక్కడ కూడా యువత చెడుత్రోవ పట్టకూడదనే ఉద్దేశంతో గంజాయి తరలింపులపై దృష్టి పెట్టి అట్టివారిపై కఠినతరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రౌడీయిజం అనేది లేకుండా రౌడీయిజం ఉండకూడదు అనే లక్ష్యంతో పోలీసు వారు కూడా అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. ను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం అయ్యే విధంగా కలెక్టరు మరియు కమిషనర్, తుడా చైర్మన్క ప్రణాళికతో ముందుకు వచ్చి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అలాగే శెట్టిపల్లిని ఒక మోడల్ టౌన్షిప్ గా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి పట్టణవాసులు రైల్వే జోన్ కావాలని అడుగుతున్నారని దీనిపై ముఖ్యమంత్రి గారు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంవత్సరంలో మన రాష్ట్రానికి సుమారు 6000 కోట్లతో ఘనమైనటువంటి రైల్వే ప్రాజెక్టు రావడం చాలా హర్షినీయమన్నారు. రైతులు కూడా ఎక్కడా బాధపడకుండా యూరియా కూడా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపటివ్ చైర్మన్ రాజన్, డిసి ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట,ఆర్టీవోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, శు సంవర్ధక శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, టూరిజం, జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

**తొట్టంబేడు ,డిసెంబర్ 2, పబ్లిక్ టుడే :** మండలం లోని పెద్ద కనపర్తి సచివాలయంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చెరుకూరి రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ఒక టీడీపీ తోనే సాధ్యమవుతుందన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు యూరియాను సచివాలయాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులకు రాయితీతో వ్యవసాయ పనిముట్లు , జనములు , జీలగలు , వేరుశెనగ విత్తనాలు వంటివి అందించి రైతు బాంధవుడు అయ్యారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రతిభ , ఆయకట్టు అధ్యక్షుడు చెరుకూరి బత్తి నాయుడు , టిడిపి నాయకులు కొరపాటి వాసు నాయుడు , చెరుకూరి శంకరయ్య , మాజీ సర్పంచ్ దాసరి చలపతి తదితరులు పాల్గొన్నారు .



# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** భర్తను కోల్పోయి ఇద్దరు చిన్న పిల్లలతో ఆమె జీవిస్తుంది, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ పరిస్థితుల్లో ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపల్లి కోటేశ్వరబాబు అపన్నహస్తం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో బైపాస్ రోడ్డుకు సమీపంలోని లంకమిట్ట ఎస్టీ కాలనీలో శివయ్యది నిరుపేద కుటుంబం. కూలీ పనుల చేస్తూ జీవనం సాగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో శివయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించారు. దీంతో భార్య మునెమ్మ తన ఇద్దరి పిల్లలతో కలిసి దిక్కుతోచని స్థితిలో విలపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరబాబు సాయం చేయడానికి ముందుకొచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు మంగళవారం వితరణగా అందించారు. ఆ ఇద్దరి పిల్లలతోపాటు ఆమెకు కొత్త బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు చదువుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి వితంతు ఫించను వచ్చేలా చేస్తానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి చేయూతను అందించడంలో మానవత్వం చూపిన కోటేశ్వరబాబుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండి కన్నయ్య, శైలజ, గంగయ్య, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగ జాతర



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** పట్టణంలోని వాటర్ వర్క్స్ కాలనీ వద్ద గంగమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా పొంగలి పెట్టి , అమ్మవారి పసుపు కుంకుమ అర్చన చేశారు.పూజ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి పసుపు, కుంకుమ , గాజులు అందజేశారు.

# శాంతిపురంలో ఈ-ఆటోల పంపిణీ








**శాంతిపురం, పబ్లిక్ టుడే:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశములమేరకు కుప్పం నియోజకవర్గమును స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ శాంతీపురం కార్యక్రమమును మండలములోని అన్ని గ్రామ పంచాయతీలకు కోటి రూపాయల విలువైన 500/300 కేజీల సామర్థ్యం కలిగిన ఎలక్ట్రికల్ ఆటోఈ ఆటోలు లను ప్రభుత్వ విప్ శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ కుప్పం,కడ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ వికాస్ మర్మత్ పంపిణీ చేసారు. ఇకపై గ్రామ పంచాయతీలలో వున్నటువంటి ఎలక్ట్రికల్ ఆటోల ద్వారా ప్రతి రోజు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సి ఆర్ పి లసహాయంతో ఇంటింటి చెత్తను సేకరించి,సేకరించిన చెత్తను మండలములోని ప్లాంటుకు తరలించి, తరలించిన ఆ వ్యర్థాలను (ఎడు) రకాలుగా వేరుచేసి, వాటిని మార్కెంటిగ్ చేస్తాము. ఈ ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతముగా సిఆర్పి ల సహకారంతో చెత్తను సేకరించి, ఎస్ డబ్ల్యూ పి సి షెడ్లకు తరలించి, సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు సరఫరా చేసి, ప్రతి గ్రామ పంచాయతీలలో 1 ఎకరా నుండి 5 ఎకరాల వరకు ఉద్యానవన పంటలకు ఈ సేంద్రియ ఎరువుల ద్వార పంటలను ప్రయోగాత్మకముగా చేపడుతున్నట్లు ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విశ్వనాథ నాయుడు, ఉదయ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ గోపాల్, విజయరామిరెడ్డి,,శ్యామల,చంద్రకళ నాగరాజు, రాజేంద్ర విజయ్ కుమార్ కేశవులు మాజీ ఎంపీటీసీ శ్రీరాములు ,గజేంద్ర,కిషోర్లు అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్ఞ పంచాయతీ కార్యదర్శులు రవి నాయక్ అశ్వత్ నారాయణ స్వాతి వనిత శివ శంకర్ జయప్ప హరీష్ లు పాల్గొన్నారు .

# క్రిస్మస్ కేక్ కటింగ్




**తిరుపతి ప్రెస్ క్లబ్ పబ్లిక్ టుడే నవంబర్ 2**
విజయనగరంలోని సిటీ చర్చ్ నందు బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యునైటెడ్ క్రిస్మస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిషప్స్ దయాసిస్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం క్రిస్మస్ వర్తమానాన్ని వివరించారు .ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవునికి దేవునికి లోబడే గుణం కలిగి ఉండాలని, అటువంటి గుణం కలిగిన యోసేపు ను బెత్లెహేములో ఏసుప్రభు పుట్టడానికి వారిని వాడుకున్నాడని,గొర్రెల కాపరులు చే ఈ వర్తమానాన్ని లోకానికి చాటించారని దేవుని సువార్తను అందించారని అన్నారు. అనంతరం దాదాపు 200 నంది పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ని ఘనంగా సత్కరించారు. బొబ్బిలి ప్రాంతము నుండి వచ్చిన అతిథులు బొబ్బిలి చిహ్నమైన వీణ ని ఆయనకు బహూకరించారు . బిషప్ జాన్ మోసెస్ అధ్యక్షత వహించగా, రెవరెండ్ అనిల్ పాల్. మోసెస్, బిషప్ జాన్ పాల్, అమెరికా దేశము లోని వరల్డ్ బ్యాంక్ జాస్మిన్ మీసారపు , డోనాల్డ్ లాజరస్ గొల్లపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా కమిటీ సమావేశంలో గూడూరు ఎమ్మెల్యే

**- పలు సమస్యలను మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళిన డాక్టర్ పాశిం సునీల్ కుమార్..**



గూడూరు,డిసెంబరు02(పబ్లిక్ టుడే ప్రతినిధి) తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ పలు సమస్యలను మంత్రి అనగన సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు.గూడూరు డివిజన్ నందున్న పోలీస్ సిబ్బందిని జిల్లా లో లేదా స్టేట్ లో బందో బస్త కొరకు డ్యూటీ లు వేస్తున్నారు. దాని వలన డివిజన్ నందు సిబ్బంది లేక ట్రాఫిక్ సమస్యలు, లా అండ్ ఆర్డర్ తో ఇబ్బంది పడుతున్నామని, కావున బందోబస్త కు సిబ్బంది ని వేసే సమయంలో జిల్లాలో ఉన్న ఒక్కో డివిజన్ నుండి సిబ్బందిని విధులకు పంపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నియోజకవర్గంలో పోలీస్ వెహికల్ చాలా పాతవి అయినందున పోలీస్ వారు విధులకు ఇబ్బందులు పడుతున్నారు. కావున వాటి స్థానంలో నూతన వాహనాలు వారికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నియోజకవర్గంలో ఏపీక్ వారు గతంలో ల్యాండ్ లు తక్కువ రేటుకు రైతుల ద్వారా కొనుగోలు చేసి, వారికి సంబంధం లేని స్థలాలు కూడా ఆన్లైన్లో ఏపీక్ స్థలాలు అని చూపిస్తున్నాయని, కావున ఏపీక్ స్థలాల పరిధి ఎంతవరకు వారి హద్దులు ఏర్పరిచేలా చేయాలనీ, అప్పట్లో రైతుల దగ్గర తక్కువ రేటుకి కొన్న స్థలాలకు వారికి తగిన న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గూడూరు పట్టణం నందు చల్లకాలువ పై పంబలేరు బ్రిడ్జ్ నిర్మించున్నామని, నిధుల కొరతతో పూర్తికాక ప్రారంభించలేదని, అది పూర్తి అయితే పట్టణం ప్రజలకు నెల్లూరు నుండి గూడూరు కు, రాక పోకలు చాలా సులభతరంగా ఉంటాయాని అన్నారు.గూడూరు 1వ పట్టణం 2వ పట్టణం కలుపుతూ ఆర్ ఓ బి నిర్మించున్నామని, ఇది పూర్తికాక పట్టణం లో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ ఉన్నాయని, పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, కావున ఆర్ ఓ బి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అసైన్మెంట్ కమిటీ ఛైర్మెన్, సభ్యులు ఎవరు? అన్యక్రాంత మైన భూములను, భూములు లేని ప్రజలకు ఎలా ఇవ్వాలి, అసైన్మెంట్ కమిటీ పై సరైన నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేసేవిధముగా నమోదు చేసుకోమని ప్రభుత్వం చేపినప్పటి నుండి అధిక సంఖ్యలో పేదలు ఇళ్ళకోసము నమోదు చేసుకుంటున్నారు, వారికి సరిపడా స్థలాలు అందించి వారు ఇల్లు కట్టుకునేలా చర్యలు, మరియు పట్టాలు కు సంబంధించి జరిగిన అవకతవకలపైన జిల్లా స్థాయి లో విచారణ చేసి, పేదలకు న్యాయం జరిగిలే హౌసింగ్ అధికారులకు తగిన ఆదేశాలు చేయాలని అన్నారు.గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలిపాలని ప్రజల నుండి వచ్చిన అర్జీలను మరియు జేఏసీ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మినిస్టర్ కి అందించిన వినతిపత్రం పై మినిస్టర్ కి శాసన సభ్యులు మాటాడుతూ రాబోయే రోజులలో గూడూరు చాలా అభివృద్ధి చెందుతుందని, అలాగే దుగరాజపట్నం నౌకయాణం కీ సంబంధించిన అనుమతులు అవి పూర్తి అవుతున్నాయని, ఎంతో అభివృద్ధికి గూడూరు కేంద్రంగా ఉంటుందనే విధానంతో ముఖ్యమంత్రి తిరుపతిలోనే ఉంచేలా చర్యలు తీసుకుని ఉండొచని, ప్రజల మనోభావాలు దెబ్బతినెలా చర్యలు చేపట్టారని, మీరు అందించిన వినతిపత్రాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారని అన్నారు.

## పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం

**-పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఆటోలు నడపాలి**

**-పట్టణ సీఐ శేఖర్ బాబు..**



**గూడూరు, డిసెంబరు02(పబ్లిక్ టుడే ప్రతినిధి)** పట్టణంలో ద్విచక్ర వాహనదారుడు అన్ని పత్రాలు సరిగా పెట్టుకుని వాహనాలు నడపాలని లేకుంటే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని గూడూరు ఒకటవ పట్టణ సీఐ శేఖర్ బాబు తెలిపారు. పట్టణంలోని సంఘం థియేటర్ కూడలి వద్ద ఒకటో పట్టణ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు ఆటోలను ఆపి పత్రాలను పరిశీలించారు. పత్రాలు సరిగా లేని వాహనాలకు చలానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులందరూ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, మైనర్లు వాహనాలు నడుపుతుంటే వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పిఎంకె పంపిన లేఖ ఆహ్వానించదగ్గదే



**శ్రీకాళహస్తి డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** ఆంధ్రప్రదేశ్ లో వన్నెకుల క్షత్రియులు, అగ్నికుల క్షత్రియులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని వారికి సామాజిక న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు పిఎంకె అధినేత అన్బుమణి లేఖ రాయడం ఆహ్వానించదగ్గ విషయమేనని వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ మిన్నల్ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్నెకుల క్షత్రియులు టిడిపి పార్టీకి నమ్మకమైన కార్యకర్తలుగా దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విజయం సాధించడంతో బీసీలకు మళ్ళీ మంచి రోజులు వచ్చాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ బీసీలకు పట్ల చిత్తశుద్ధితో తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అర్హులందరికీ రేషన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వనిధని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించుకుని న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ పులిగోరు మురళీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఎన్డీఏ నాయకులు భరణి యాదవ్, రాజా రెడ్డి, వెంకటేశ్వర్లు, ఈతమాకుల హేమంత్ యాదవ్, గంగమ్మ గుడి ఆలయ పాలకమండలి సభ్యులు రుద్ర కిషోర్, ఆనంద్ గౌడ్, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ ఇద్దరు గంజాయి స్మగ్లర్లు



**పిచ్చాటూరు, పబ్లిక్ టుడే :** గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఇద్దరు ముద్దాయిలను మంగళవారం ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. వివరాల్లోకెళ్తే సులభంగా డబ్బు సంపాదించి జల్సా లకు అలవాటు పడ్డ ఇద్దరూ శకుంతల 53 (వితంతు) తమిళనాడులోని దిండికల్లు గ్రామం మనోజ్ 23 (తండ్రి లేదు) కోయంబత్తూర్ కు చెందిన వీరిద్దరూ అనకాపల్లి నుంచి గంజాయి కొని చెన్నైలోనే కోయంబేడులో విక్రయించే వారు. వీరు తమిళనాడుకు తరలించేందుకు పిచ్చా టూర్ కేంద్రంగా ఎస్ ఎస్ బి పేట, సీతంజేరి, తిరువల్లూరు మీదుగా చెన్నైలోని కోయంబేడుకు గంజాయిని తరలిస్తున్నారని పక్కా సమాచారం అందుకున్న డి.ఎస్.పి రవికుమార్ సిఐ రవీంద్రలు పిచ్చాటూరు ఎస్సై వెంకటేశ్వర్లను అప్రమత్తం చేయడంతో ఈనెల 30 ఆదివారం సాయంత్రం వీరిని పిచ్చుటూర్లో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయితో పట్టుబడిన, సేవిస్తూ దొరికిన 20 సంవత్సరాలు జైలు శిక్ష కాయమని ఎస్సై తెలిపారు. ఈజీ మనీకి అలవాటుపడ్డ యువత దీన్ని గుర్తు ఏ రగాలని హెచ్చరించారు కార్యక్రమంలో ట్రైన్ ఎస్ఐ శ్రీనివాసులు ఏఎస్ఐ వెంకటరాజు హెడ్ కానిస్టేబుల్ చంద్రబాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రక్షణ ఏర్పాట్లలో పాల్గొన్న తలపా దామోదర్ రెడ్డి



**.శ్రీకాళహస్తి,డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** ఏర్పేడు మండలం ముసిలిపేడు గ్రామం వద్ద బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో వరద నీరు ఉధృతిగా ప్రవహించడం వల్ల దారి తప్పి వారు అడవిలోనే సోమవారం నుంచి ఉండిపోయారు.వారిని రక్షించి వెనుకకు తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా మంగళవారం ఏర్పేడు మండలం తహసీల్దార్, ఎంపిడిఓలతో కలిసి తలపా దామోదరం రెడ్డి ఏర్పాట్లును పరిశీలించారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భక్తులు అందరూ క్షేమంగా తిరిగి రావాలని వారి కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. అధికారులు నిత్యం పర్యవేక్షిస్తు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,అరుణ్,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అనగాని సత్యప్రసాద్ ను కలిసిన జేఏసీ నాయకులు





**గూడూరు,డిసెంబరు02(పబ్లిక్ టుడే ప్రతినిధి)** గూడూరు జేఏసీ నాయకులు మంగళవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను కలిశారు. గూడూరును జిల్లా చేయండి లేనిపక్షంలో నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన మంత్రి గూడూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ కన్వీనర్ దశరధ రామిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పర్యటనకు మంత్రి వస్తున్నట్లు తెలుసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రికి గూడూరును తిరుపతిలో కలపడం వలన సాధారణ ప్రజలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారన్నారు. మంత్రికి జేఏసీ తరపున కృత్ఞతలు తెలిపారు. మంత్రి పాల్గొనే సమావేశానికి గూడూరు ఎమ్మెల్యే హాజరయ్యారు. జేఏసీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ను కలిశారు. అలాగే ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తిని కూడా కలిశారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం వద్ద జేఏసీ నాయకులు గూడూరును జిల్లా చేయాలి కానిపక్షంలో నెల్లూరులో కలపాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సీహెచ్. ప్రభాకర్, పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, చిరంజీవి, శంకర్ రెడ్డి, రాఘవ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సీవీఆర్. కుమార్, వెంకటేశ్వర్లు, శశి కుమార్, నాగేశ్వరావు, శివకుమార్ రెడ్డి, జమాలుల్లా, సునీల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** తుఫాన్ ప్రభావంతో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతుండడంతో తిరుపతి జిల్లాలో వర్షపాతం అధికంగా నమోదు అవుతుంది, ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో గత మూడు రోజుల నుంచి వర్షపాతం అధికంగా నమోదు అవుతుండడంతో, ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు అనేక కార్యాచరణలు చేపట్టారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తూ వారి కావాల్సిన సహాయక చర్యలు చేపడుతున్నారు,ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే అధికారులకు తెలియజేస్తే సహాయక చర్యలు చేపట్టడానికి ఇప్పటికే అధికార యంత్రాంగం శ్రీకాళహస్తిలో సంసిద్ధంగా ఉంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.. తమ కూటమి నాయకుల్ని కూడా ఈ తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు, ఇప్పటికే కూటమి నాయకులు వారి వారి ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు..

# గోపి స్వామి ఇంట్లో మళ్లీ చోరీ

**పలమనేరు డిసెంబర్ 2( పబ్లిక్ టుడే ):** చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని రాధా బంగ్లా ఏరియాలో పలమనేరు పాతపేట శ్రీ కనకదుర్గమ్మ గుడి అర్చకులు గోపి స్వామి నిర్మిస్తున్న నూతన గృహంలోమళ్లీ కరెంటు వైర్లు చోరీకి గురయ్యాయి. గత మార్చి నెల లో ఒకసారి ఇలాగే వైర్లు చోరీ జరిగితే, అదే వీధిలో గల నిందితులు సాయి, సంజయ్, గణేశ్ ల నుంచి పోలీసులు వైర్లను రికవరీ చేశారు. ఇప్పుడు దాదాపుగా రూ.1.20 లక్షలు విలువచేసే ఎలక్ట్రిక్ వైర్లు, సామాన్లు దుండగులు దొంగిలించారని బాధితుడు తెలిపారు.పోలీసులు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మధ్యన రాధా బంగ్లా ఏరియాలో ఎక్కువగా చోరీ కేసులు నమోదు కావడంతో స్థానికులు భయం గుప్పెట్లో బతుకుతున్నారు. పోలీసులు ఈ ఏరియాపై ప్రత్యేక మెగా పెట్టాలని కోరుతున్నారు.

## తిరుపతి హాస్పిటల్లో పెన్షన్ పంపిణీ



**రామకుప్పం,డిసెంబర్ 2: పబ్లిక్ టుడే:** రామకుప్పం మండలంలోని సింగసముద్రం పంచాయతీ రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన సాలమ్మ అనారోగ్యంతో తిరుపతి నారాయణాద్రి ఆర్ట్ ఆపరేషన్ అయింది. సమాచారం తెలుసుకున్న టిడిపి నేతలు సచివాలయ సిబ్బందితో మంగళవారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కృష్ణప్ప, పంచాయతీ పార్టీ కార్యదర్శి వాసు, అప్పోజి బాలచంద్ర నాయుడు, పార్థసారథి పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### - కన్వీనర్ కె.వి చలపతి రాజు



**పిచ్చాటూరు పబ్లిక్ టుడే డిసెంబర్ 2 :** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామంలో మంగళవారం వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కె.వి చలపతిరాజు, రమేష్ రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందకుండా పోతుందని ఈ ప్రతిపాదనను విరమించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశులు, తోప్పయ్య, గోవిందస్వామి, కరుణామూర్తి, పళ ణి, వెంకటాచలం, షెడ్డు, లడ్డు మోహన్, అశోక్, మేష, చార్లెస్, చంద్రన్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం

**చిత్తూరు డిసెంబర్ 2 పబ్లిక్ టుడే:-** జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల మూడవ తేదీన 313 క్లస్టర్ల లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు బుధవారం ఉదయం 8 గంటల నుండి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 313 క్లస్టర్లు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని ఈ వర్క్ షాప్ కు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు వర్క్ షాప్ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు రబీ పంట 2025 -26. ఖరీఫ్ 2026 మరియు రబీ 2026-2027 యాక్షన్ ప్లాన్ వివిధ అంశాలపై రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో మురళీకృష్ణ కోరారు

# మోకాళ్లపై నిలబడి మొరపెట్టుకున్న దళిత నాయకుడు



**పుంగనూరు, డిసెంబర్02 పబ్లిక్ టుడే:** మండలంలోని దళితులకు స్మశానవాటికల కోసం సరైన స్థలాలను కేటాయించాలని దళితనాయకుడు రాజు ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటి సమావేశంలో నేరుగా తహశీల్దార్ రాముకు మోకాళ్లపై నిలబడి మొరపెట్టుకున్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇటీవల నక్కబండలో ఒకరు మరణించగా , దహనం చేయడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనేక గ్రామాల్లో వంకలు, చెరువుల సమీపంలోని స్మశానాలను కేటాయించడం వలన దళితులు ప్రతి రోజు అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో దళితుల గౌరవం దెబ్బతింటోందని, ప్రతి గ్రామంలో సురక్షితమైన, అందుబాటులో ఉండే స్థలాల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు. అలాగే మండల పరిధిలోని చెరువులు, స్మశానాలు దురాక్రమణ కాబడుతున్నాయని వీటిపై వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు కనీస సౌకర్యాలు కల్పించి, వారికి తగిన ఇంటి స్థలాలను కేటాయించి, కావాల్సిన సౌకర్యాలపై ప్రభుత్వ అధికారులు స్పందించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇ సుప్రియ, ఎస్ఐ కెవి.రమణ, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సభ్యులు ఎన్ఆర్.అశోక్, చిన్నరాయులు, నరసింహులు, రామయ్య, రమణ, ఎం.శంకరప్ప, రామకృష్ణ, కృష్ణప్ప, శ్రీనివాసులు, చిన్నబ్బ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ



**రామకుప్పం,డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** రామ కుప్పం మండలంలోని 22 పంచాయతీలకు ఎలక్ట్రిక్ ఆటోలను మంగళవారం మండల కేంద్రమైన రామకుప్పంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 లక్షల విలువగల 22 ఎలక్ట్రిక్ ఆటోలను ఇవ్వడం జరిగిం దన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరుగుతుందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని ఘననీయంగా తగ్గించి పచ్చదనానికి మరింత అభివృద్ధి దిశగా ప్రజలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, మండల అధ్యక్షులు వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, ఆంజ నేయ రెడ్డి, కార్యదర్శి రామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నరసింహులు, జనసేన హరీష్, నేతలు రామ్మూర్తి, కన్నన్, గుర్రప్ప, చలపతి, చిన్న కృష్ణ, కృష్ణా నాయక్, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, రవి రెడ్డి, రఘు, రామకృష్ణప్ప, విజయ్ రెడ్డి , శంకరాచలం, అవినాష్, ఆదిల్, బాలు, సుబ్రి, సురేష్, అమర్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**చిత్తూరు డిసెంబర్ 2 పబ్లిక్ టుడే:-** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దివ్యాంగుల సహాయ సంచాలకులు ఇన్చార్జి విక్రమ్ కుమార్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు మూడవ తేదీ బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ భవన్లో నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు అంతర్జా తీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం ఘనంగా బుధ వారం ఉదయం 10 గంటలకు ప్రారంభి చనున్నట్లు ఆయన తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు కొరకు పనిచేస్తున్న సంఘాల నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలు కార్యకర్తలు ఈ సభకు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని విక్రమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## కేరళలో కారు ప్రమాదం

### కారణి కి చెందిన తండ్రి కొడుకులు మృతి

**బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ని కారణి గ్రామానికి చెందిన తండ్రీకొడుకు కారు ప్రమాదంలో మృతి చెందారు. వేణు (49)ఆయన



కుమారుడు నరేష్ (30)లు శబరిమలై కి అయ్యప్ప దీక్ష తీసుకుని వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో మంగళవారం వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురికాగా ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం అందింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజల రక్షణ మా బాధ్యత

**- ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడిన పోలీసులు**

**- ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**

**- పోలీసుల శ్రమ, సేవాభావంతో 22 మంది భక్తులు కాపాడిన వైనం.**






**ఏర్పేడు పబ్లిక్ టుడే :** మండలం పరిధిలోని ముసలిపేడు పంచాయతీ ఆ గ్రామంలోని బతినయ్యకొండ ఆలయానికి సోమవారం వెళ్లిన శ్రీకాళహస్తి ఎన్టీఆర్ నగర్‌కు చెందిన 22 మంది భక్తులు ఆలయంలోనే రాత్రి బస చేశారు. మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణంలో స్వర్ణముఖి నది ఉప్పొంగి ప్రవహించడంతో వారు నదిమధ్యలో చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు పోలీసులు ఆలస్యం చేయకుండా జెసిబి లు, ట్రాక్టర్లు, రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, మెడికల్ టీంలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ప్రమాదాన్ని లెక్కచేయకుండా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి చిక్కుకుపోయిన 22 మందిని సురక్షితంగా బయటకు తీసి కాపాడారు. రక్షణ అనంతరం వారందరినీ ముసలిపేడు ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించి పర్యవేక్షణలో ఉంచారు. అందరూ పూర్తిగా క్షేమంగానే ఉన్నారు. జిల్లా ఎస్పీ ప్రజలకు సందేశం ఇస్తూ ప్రజల ప్రాణరక్షణలో పోలీసులు ఎప్పుడు ముందుంటరని ప్రమాద పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి తక్షణమే పోలీసులను సంప్రదించాలని ముఖ్యంగా వాతావరణం అనుకూలించినప్పుడు ప్రయాణాలను కూడా దాటవేసుకోవాలని ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ రిస్క్ తీసుకోకూడదని కోరారు. ఎస్‌డిపిఓ రేణిగుంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ లు ఇమామ్, వెంకటలక్ష్మి, సిబ్బంది ఈ రిస్క్యూ ఆపరేషన్లు పాల్గొన్నారు

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**- ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181**



**తిరుపతి పబ్లిక్ టుడే, డిసెంబర్ 02:** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చన్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

### శ్రీవారి సేవ 'ట్రెయిన్ ద ట్రైనీస్'

## శిక్షణ కార్యక్రమం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

వెంకయ్య చౌదరి అన్నారు. మంగళవారం తిరుమలలోని సేవా సదన్-2లో గ్రూప్ సూపర్వైజర్ల (మాస్టర్ ట్రైనర్లు)లకు నిర్వహించిన తొలి బ్యాచ్ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. దేశవిదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సేవ చేయడంలో శ్రీవారి సేవకుల పాత్ర అత్యంత కీలకమైనది తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఐఐఎం-అహ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించినట్లు చెప్పారు. ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, భక్తులతో నడవడిక, నాయకత్వ లక్షణాలు, టీటీడీ చరిత్ర, శ్రీవారి సేవ ప్రాముఖ్యత, పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ శిక్షణ పొందిన గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో శ్రీవారి సేవకు నమోదు చేసుకున్న శ్రీవారి సేవకులకు సేవకు రాకమునుపే శిక్షణ అందించి వారిని భక్తులకు ఉన్నతమైన సేవలు అందించే విధంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారుఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి, ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్వైజర్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పండితులు డా. మేడసాని మోహన్, డా. దామోదర్ నాయుడు, డా. శ్రీనివాస్, టీటీడీ ఛీఫ్ వీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో కుమారి నీలిమ, సేవా సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద జాగ్రత్తలపై అవగాహన




**పుంగనూరు, డిసెంబర్02 పబ్లిక్ టుడే:** అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌కాలనీలో ప్రత్యేక అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణలపై అగ్నిమాపకయంత్రం, పరికరాలచే ప్రదర్శన నిర్వహించారు. అగ్నిప్రమాద పరిస్థితుల్లో 101 కు సమాచారం అందించిన వెంటనే సిబ్బంది ప్రతిస్పదిస్తారని తెలిపారు. అనంతరం భగత్‌సింగ్ కాలనీలోని ప్రైమరీ పాఠశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ వాలంటర్లచే పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్‌నాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారి శరవణకుమార్, అధ్యాపకులు రాధాకృష్ణ, బాలరాజునాయక్, భారతి, సుమలత, సుభాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితంలో రాణిస్తే జీవితంలో ఉన్నతస్థానం



**పుంగనూరు, డిసెంబర్02 పబ్లిక్ టుడే:** గణితం మానవుల దైనందిన జీవితంలో ముడిపడి ఉందని అవధాని అరుణ్ శివప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన సంజీవరాయశర్మ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గణిత అష్టావదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ ణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ , సంజీవరాయశర్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ గణితంలో ఎవరు రాణిస్తారో వారు జీవితంలో ఉన్నతస్థాయిలో నిలుస్తారని అన్నారు. భారతీయులు ఎక్కువగా గణితంలో పట్టుసాధించడంతోనే ప్రపంచంలో ఉన్నతస్థాయిలో రాణించగలుగుతున్నారని తె లిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రుద్రాణి, ఉపాధ్యాయులు నారాయణ, మునిలక్ష్మి, ప్రభాకర్, రాజేంద్ర, వెంకటపతి, రామలింగప్ప, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి, పబ్లిక్ టుడే :** జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల, భవన నిర్మాణ పనుల ప్రగతిపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో... కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య సేవలు, ఆసుపత్రి భవన నిర్మాణ పురోగతి, శానిటేషన్ మెరుగుదలపై వైద్యాధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు , ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల అంచనాలకు అనుగుణంగా మరింత మెరుగుపరచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో టెస్టులు, మందులు, అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ మరియు డిఎంహెచ్వో కి సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, రోగుల సేవల్లో శ్రద్ధ పెట్టాలని, ఆసుపత్రుల లోపల, పరిసరాలలో మెరుగైన పారిశుధ్యం ఉండాలని చెప్పారు. జిల్లాలో ఆసుపత్రులలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే భవన నిర్మాణాల పురోగతిలో వేగం పెంచాలని, నాణ్యతపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలన్నారు. ధర్మవరం భవనం ప్రధాన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మిగతా పనులను షెడ్యూల్ ప్రకారం ముగించాలని సూచించారు. కొత్త ఆసుపత్రి భవనాల్లో ప్లాస్టరింగ్, పెయింటింగ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పని వంటి అంశాలను సమయానికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. మడకశిర, కదిరి, తనకల్లు, పెనుకొండ, నల్లమడ ఆసుపత్రి భవనాల్లో జరుగుతున్న పనులను ప్రాధాన్యంతో తీసుకుని మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే, ప్రతి ఆసుపత్రి అవసరాలు, బడ్జెట్ ప్రతిపాదనలు, ఖాళీ ఉద్యోగాల వివరాలను సమగ్రంగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని, ఇందుకు అన్ని విభాగాలు బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. మధుసూదన్, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవం

- పెనుకొండ బాబయ్య దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పించిన మంత్రి సవితమ్మ
- పెనుకొండ బాబాఫక్రోద్దీన్ 753వ గంధం మహోత్సవానికి ప్రభుత్వం తరుపున ఛాదర్ సమర్పణ
- మంత్రి సవితమ్మతో కలిసి దర్గాకు వచ్చిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా







**పెనుకొండ, పబ్లిక్ టుడే:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ బాబయ్య స్వామి దర్గా 753 ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి బాబయ్య స్వామి కి భక్తి శ్రద్ధ లతో సమర్పించారు, ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఘన స్వాగతం పలికారు,అలాగే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు, అలాగే తాజ్ బాబాతో కలిసి గంధం మొహల్ నందు మంత్రి ఎస్ సవితమ్మ మరియు జిల్లా కలెక్టర్ బాబా ఫక్రుద్దీన్ బాబ స్వామి వారి మహిమను తెలుసుకున్నారు, అడుగడుగున మంత్రి సవితమ్మకు ముస్లింమైనారిటీలు,ఫకీర్లు,తేదేపా జనసేన బీజేపి నాయకులు ఘన స్వాగతం పలికారు. దక్షిణాది రాష్ట్రంలో గంధం ఉరుసు మహొూత్సవం సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు,భక్తులు తరలివచ్చారు.

# సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో వినతి



**కదిరి, పబ్లిక్ టుడే:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో , కదిరి మున్సిపాలిటీ పరిధిలోని,36 వాడల్లో పరిశుభ్రత దోమలు ఎక్కువ అయినందున ప్రజల అనారోగ్యానికి గురైతున్న ప్రజలను మున్సిపల్ అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు, అదేవిధంగా పట్టణంలోని వీధిలో కుక్కలు ఎక్కువ అయినందున పసి బాలులు బాలలను స్త్రీలను పురుషులను వేధిస్తున్న వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని, తీసుకోవాలని ప్రజలకు రక్షణ కల్పించాలని మున్సిపల్ అధికారులను తెలియజేయడం ఏఈ ప్రదీప్ ని వినతిపత్రం అందజేశారు ,ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ, ఫిర్యాదు మేరకు ఇచ్చిన సమస్యలపై చేపట్టని సమక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మున్సిపల్ అధికారులను హెచ్చరిస్తున్నాం అని సిపిఐ పట్టణ కార్యదర్శి,ఎస్ కే లియాకత్ అలీ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రమణ , సిపిఐ నాయకులు, రాజు నాయక్, శంకరప్ప చంద్ర స్వామి ఇంద్ర బాలమ్మ కవితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్య భారం...



**బత్తలపల్లి, డిసెంబర్ 02 పబ్లిక్ టుడే:** వైద్య కళాశాలలను ప్రవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య భారం అవుతుందని, వైద్య విద్యను దూరం చేయకూడదని వైసిపి నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఈదుల ముష్టూరు గ్రామంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని పార్టీ నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ జరిగితే ఒక లక్ష నుంచి ఒక లక్ష యాభై వేల రూపాయలు ఫీజు చెల్లించే వైద్య విద్యార్థులు కోటి రూపాయలు చెల్లించాల్సి ఉంటుం దన్నారు. చంద్రబాబు సర్కార్ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, ఓబి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, శ్రీరాములు, బోయ సాంబ, కొట్టాల నరసప్ప, చంద్ర, పెద్దన్న, ఈశ్వరయ్య, కాటమయ్యలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ స్థాపనకు భూమి పూజ



**ధర్మవరం,పబ్లిక్ టుడే:** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి స్పూర్తిదాయక నాయకత్వాన్ని స్మరించుకుంటూ, ఆయన విగ్రహ స్థాపనకు ధర్మవరంలో భూమి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు. అటల్ బిహారీ వాజ్పేయి దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నామని కూడా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో డ్రోన్లు సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి

## - జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్




**పెనుకొండ, పబ్లిక్ టుడే:** శాంతి భద్రతల పరిరక్షణలో డ్రోన్లు సిసి కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం సాయంత్రం పెనుగొండ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొరియన్ వారు జిల్లా ఎస్పీకి సిసి కెమెరాలతో పాటు డ్రోన్లు అందజేశారు,కొరియన్స్ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ (ఏ ఎన్ పి ఆర్) సీసీ కెమెరాలు 6, నైట్ విజన్ డ్రోన్ 1, డే ,విజన్ డ్రోన్ 1, మొత్తం వీటి విలువ 15, లక్షల 50,000.. వీటిని పెనుగొండ పోలీసులు ఉపయోగించుకునేందుకు కొరియన్స్ వారు మంగళవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ కి అందజేశారు, కొరియన్స్ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ...ఇటువంటి కార్యక్రమానికి భాగస్వాములై ముందుకు వచ్చిన కొరియన్ సంస్థ చైర్మన్, జాంగ్ యాంగ్. వైస్ చైర్మన్, జిన్ ఉయాంగ్, సీనియర్ అడ్వైజర్లు, రాబియాంగి,కిమ్ టీ హై యాప్, సీక్ యాంగిల్ లను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ అభినందించారు,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల అరికట్టడం, శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో ఉపయోగ పడతాయని సూచించారు. జిల్లాలో అందరి భాగస్వామ్యంతో సీసీ కెమెరాలతో పాటు, నైట్ విజన్ డ్రోన్, డే విజన్ డ్రోన్ వంటివి ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను అరికట్టడంతో పాటు, అలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఇందులో ఆ దృశ్యాలు రికార్డ్ అవుతాయని వెంటనే నేరస్తులు కనిపెట్టేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో, పెనుగొండ డిఎస్పి నర్సింగప్ప, సిఐ రాఘవన్, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు వెంకటేశ్వర్లు రాజేష్ రంగడు వీరాంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలి



**రొంపిచెర్ల, డిసెంబర్ 02, పబ్లిక్ టుడే:** రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలని మండల ప్రజలకు కోరుతున్నారు. రొంపిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలోనే ఉంచడం వలన విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రొంపిచెర్ల మండల కేంద్రం నుంచి చిత్తూరు కు 75 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. రెవెన్యూ డివిజన్ కూడా చిత్తూరు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీలేరును రెవిన్యూ డివిజన్ గా కేటాయించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలిపి, పీలేరు ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్ గ్రేట్ విజన్ సొసైటి, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి.వి.ఎస్ బాబు, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా, విద్యావేత్త డాక్టర్ రఘునాథ్, మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఓబులేష్, మైనార్టీ నాయకులు బావాజీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు



**తిరుపతి డిసెంబర్ 2, పబ్లిక్ టుడే:** స్థానిక భైరాగిపట్టెడ సి.పి.ఐ భవనంనందు తిరుపతి జోన్ భాష్యం 10వతరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది.భాష్యం విద్యాసంస్థల అధినేత చైర్మన్ భాష్యం రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లడుతూ విద్యార్థిదశ అత్యంత విలువైందని ఈ దశలోనే చదువు పై సమయాన్ని కేటాయించాలని, పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో, ప్రతి నిమిషంను సద్వినియోగం చేసుకోవాలని, పరిక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా, మానసికంగా దృడంగా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరక్టర్, భాష్యం సాకేత్ రామ్ , భాష్యం హనుమంతరావు, మైఖల్ రాజ్, జోనల్ ఇంచార్జ్ లక్ష్మణ్, వివిధ బ్రాంచ్ ల ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

**తొట్టంబేడు ,డిసెంబర్ 2, పబ్లిక్ టుడే :** మండలం లోని పెద్ద కనపర్తి సచివాలయంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చెరుకూరి రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ఒక టీడీపీ తోనే సాధ్యమవుతుందన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు యూరియాను సచివాలయాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.